అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 06 డిసెంబర్ 2025 పేజీలు : 04

# భావితరాలకు విద్యార్థుల భవితే మా లక్ష్యం

## - నాణ్యమైన చదువు,భోజనం అందిస్తున్నాం - కార్పొరేట్ స్కూల్స్ కి ధీటుగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యాబోధనాలు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ



ఆడిటోరియం ప్రారంభించిన మంత్రి సవిత

**సోమందేపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**

నేటి బాలలే రేపటి పౌరులు,నేటి విద్యార్థులే రేపటి భావితరాలకు భావిత ,యువత అన్నారు మంత్రి సవిత, శుక్రవారం మండలకేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సవితకు విద్యార్థులు,ఉపాధ్యాయులు, నాయకులు ఘనస్వాగతం పలికారు,అనంతరం సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద 1 కోటి 20 లక్షల తో నిర్మించిన ఆడిటోరియం ను ప్రారంభించారు, మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చదివిస్తున్న ప్రతి తల్లిదండ్రికి నా ధన్యవాదాలు,అదే విధంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన ఉందని,అవార్డులు పొంది,మంచి నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయుల చేత పిల్లలకు విద్యా బోధన చేయిస్తున్నాం అన్నారు,ఎన్నికల్లో ఇవ్వని హామీలు ఎన్నో చేస్తున్నామని,ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి యూనిఫారం, షూస్,సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటో ఉన్న బ్యాగ్ అందించామని,పిల్లలు బాగుండాలని వారు తినే ఆహారం బాగుండాలని యువగలం అధినేత, విద్యాశాఖ మంత్రి నారలోకేష్ సూపర్ ఫైన్ రైస్ ప్రవేశపెట్టి,పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు,మా నాయకుడు,రాష్ట్ర సీఎం చంద్రబాబు ,పిల్లల స్కూల్ బ్యాగు పై రాజకీయ నాయకుల ఫోటోలు కాకుండా,సర్వేపల్లి రాధాకృష ఫోటో ముద్రించడం జరిగిందన్నారు,ప్రతి తల్లిదండ్రులు పిల్లల చదువు పై దృష్టి పెట్టాలని,వారికి ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు,ప్రతి విద్యార్థి కష్టపడి,ఇష్టపడి చదివి మీ గ్రామానికి,మీ తల్లిదండ్రులకు,పాఠశాలలకు పేరు తేవాలని,ప్రతి విద్యార్థి యోగా,వ్యాయామం, శారీరక ఆటలు ఆడాలని,మొబైల్స్ వాడటం తగ్గించి,మీ తల్లిదండ్రుల కష్టం,ఉపాధ్యాయుల శ్రమను గుర్తించాలన్నారు ,ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ఆనంద్,కన్వీనర్ నడింపల్లి వెంకటేష్,రాష్ట్ర ఉప్పరసగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ,రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ,మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, చాకర్లపల్లి శ్రీరాములు,తిశిది జయరాజ్,ల్బీ వెంకటలక్ష్మి,ల్బీ ఆంజనేయులు నాయక్,హెచ్ ఎం రామాంజినేయులు,న్నిట్టు ప్రేమ కుమార్,చల్లపల్లి రామకృష్ణ,చాకార్లపల్లి శ్రీరాములు,సంజీవ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి,హరికృష్ణ, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు కిష్టప్ప,మహేంద్ర,ద్పీ సోమశేఖర్, అగిసెట్టి రమణ,మగేచెరువు సర్పంచ్ నరసింహ, అనసూయమ్మ, రత్నమ్మ,జనసేన కన్వీనర్ జాబివుల్ల,జనసేన సుమిత్ర గంగాధర్ రాయల్,మండల కార్యదర్శి శివశంకర్ యాదవ్, డీలర్ రమేష్ యాదవ్ , నాగరాజ్ యాదవ్, అమర్నాథ్ యాదవ్ ,కోతుల మూర్తి,పూజారి శంకర్,కొత్తపల్లి రిదితీ రంగా,శ్రీధర్,జనసేన వరలక్ష్మి రామాంజి,మహిళ నాయకురాళ్లు,నాయకులు,కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు....

# చంద్రబాబు అసమర్థత వల్లే రైతుల ఆత్మహత్యలు

- సినిమా టికెట్లకిచ్చే మద్దతు ధర..రైతు పండించిన పంటకు ఇవ్వలేరా ?
- అరటి రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలో అన్నదాతల దుస్థితికి నిదర్శనం
- వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం
- వెల్లుట్లలో రైతు నాగలింగం అంత్యక్రియల్లో అనంత, శైలజానాథ్
- కుటుంబ సభ్యులకు ఓదార్పు..అండగా ఉంటామని భరోసా
- రైతు నాగలింగం ఆత్మహత్యను వక్రీకరిస్తారా ? : శైలజానాథ్
- నాగలింగం కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

**పుట్లూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబు అసమర్థత కారణంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ఇచ్చే ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక పుట్లూరు మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం ఉదయం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైసిపి నేతలు వెల్లుట్ల గ్రామానికి చేరుకుని రైతు నాగలింగం కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతు నాగలింగం ఆత్మహత్య రాష్ట్రంలోని అన్నదాతల దయనీయ పరిస్థితిని ప్రతిబింబిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక నష్టాలపాలై అప్పులబారి నుంచి బయటకు వచ్చే మార్గం లేక దయనీయ స్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరటి రైతు నాగలింగం ఆత్మహత్యను ప్రభుత్వం వక్రీకరిస్తుండడం బాధాకరమన్నారు. సినిమా టికెట్లకు మద్దతు ధర ప్రకటించే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించలేరా? అని ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యం, మీ అసమర్థత విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రైతు నాగలింగం మృతదేహానికి చట్టానికి విరుద్ధంగా పోస్టుమార్టం నిర్వహించి పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని తెలిపారు. రైతులెవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ తరఫున పోరాటం చేస్తుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి ఈనెల 8వ తేదీన కలెక్టరేట్ లేదా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని తెలిపారు.

**రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలి :**

ప్రభుత్వం రైతు నాగలింగం కుటుంబానికి న్యాయం చేయాలని శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైజలనాథ్ కోరారు. నాగలింగం కుటుంబానికి 25 లక్షల పరిహారం అందించాలన్నారు. అరటి పంటకు ధర లేక రైతు ఆత్మహత్య చేసుకుంటే దాన్ని కూడా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. తమ మాట వినకపోతే ఆర్థిక సాయం కూడా అందదు అంటూ కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. కూటమి పాలనలో ఇన్సూరెన్స్ లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ లేదు, అరటి పంటను కొనేవాళ్లు లేరన్నారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అవుతోందని దుయ్యబట్టారు. అర్ధరాత్రి పోస్టుమార్టం చేసి పంపడం ఏంటని ప్రశ్నించారు. రైతులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తక్షణం ప్రభుత్వం అరటి పంటను కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.





నివాళులు అర్పిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి, శైలాజానాథ్ , అంత్యక్రియల్లో పాల్గొన్న అనంత, శైలజానాథ్

# రైతు ఆత్మహత్యాయత్నంపై జెసిపిఆర్ మండిపాటు

## - పవర్ గ్రిడ్ టవర్ల ఏర్పాటుతో రైతులకు అన్యాయం
## - పవర్ గ్రిడ్ పనులను అడ్డుకుంటా - జెసిపిఆర్



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

పవర్ గ్రిడ్ టవర్ల ఏర్పాటు విషయంలో తాడిపత్రి మండలం యర్రగుంట్లపల్లి గ్రామానికి చెందిన రైతు గంగాధర్ నష్టపరిహార విషయంలో న్యాయం జరగలేదంటూ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పవర్ గ్రిడ్ అధికారులపై తీవ్రంగా మండిపడుతూ వీడియోను విడుదల చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ పవర్ గ్రిడ్ యాజమాన్యానికి హెచ్చరించారు. రైతుల అభిప్రాయం తెలుసుకోకుండా ఇష్టానుసారం టవర్ల నిర్మాణాలు చేపట్టడం సరైనది కాదన్నారు. రైతులు కష్టపడి సాగు చేసిన పంట పొలాల్లో చేతికి వచ్చిన పంటను నష్టపరుస్తూ అరకొర నష్టపరిహారాన్ని చెల్లిస్తూ పనులు కొనసాగించడం సబబు కాదన్నారు. ఈ విషయమై పలుమార్లు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదులు అందించిన రైతు నష్టాన్ని గుర్తించకుండా పోలీసులను అడ్డుపెట్టుకొని పవర్ గ్రిడ్ పనులు కొనసాగించడాన్ని ఖండించారు. రైతులను నష్టపరుస్తూ కొనసాగుతున్న పవర్ గ్రిడ్ పనులను ఈ నెల 15న అడ్డుకుంటానని ఆయన పేర్కొన్నారు.

# నారా లోకేష్ చొరవతో విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

## - విద్యార్థులు టెక్నాలజీలో పోటీ పడాలి - మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కందికుంట





సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్ , మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

**కదిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు ఇస్తుందని, మన పిల్లల తలరాత మార్చే శక్తి చదువుతోనే సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో విద్యకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అమెరికాలోని అంతర్జాతీయ యూనివర్సిటీలో చదివి విద్యాశాఖలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. లోకేష్ ఆలోచనకి ప్రతి రూపమే ఈ కార్యక్రమం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగంలో వచ్చిన మార్పులకు దేశంలోని మిగతా రాష్ట్రాలు సైతం ఏపి విద్యా విధానాలపై ఆసక్తి చూపుతున్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

విద్యార్థుల్లో మానవత విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. విద్యాభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి జీవితాంతం గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు టెక్నాలజీకి దూరంగా పెంచకుండా పోటీ పడే విధంగా ప్రోత్సహించాలని, విద్యార్థులు కూడా సాంకేతికతను అందిపుచ్చుకుని దానికి అనుగుణంగా ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో అద్భుతమైన వ్యక్తులుగా తయారవ్వాలంటే టెక్నాలజీలో ఉన్న సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు బాహుద్దీన్, కార్యకర్తలు, నాయకులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ శిక్షణ పొందిన వారికి భత్యం ఇవ్వరా..?!

## -ఏడాది కావస్తున్నా పట్టించుకోని బీసీ సంక్షేమ శాఖ
## -జిల్లాలో 200 మందికిపైగా శిక్షణ పొందిన అభ్యర్థులు
## -నెలకు రూ.1500 చొప్పున రెండు నెలల భత్యం ఊసేలేదు
## -స్టడీ మెటీరియల్‌కు ఇస్తామన్న రూ.1,000 ఇవ్వని వైనం




అనంతపురం బీసీ స్టడీ సర్కిల్




మెగా డీఎస్సీ లోగో

**ఉరవకొండ, డిసెంబరు 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకై ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ కోసం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా రెండు నెలలపాటు ఉచిత శిక్షణ పొందిన బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు భత్యం (స్టైఫండ్), స్టడీ మెటీరియల్‌కు ఇస్తామన్న డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. శిక్షణ పూర్తీ అయి ఏడాది కావస్తుండగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా జరిగిపోయినా ఇప్పటివరకు బీసీ సంక్షేమశాఖ నిధులు విడుదల చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వివరాల్లోకి వెళితే...

పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన డీఎస్సీ అభ్యర్థులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్లి శిక్షణ తీసుకోలేరన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకొని రాష్ట్రంలోని 26 జిల్లాల్లోగల అన్ని బీసీ స్టడీ సర్కిళ్లలో రెండు నెలలపాటు అర్హతగల అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈక్రమంలోనే జిల్లా కేంద్రంలో అనంతపురంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో గత ఏడాది నవంబరు 16న శిక్షణ మొదలై జనవరి రెండో వారం వరకు కొనసాగింది. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు 1,500 రూపాయలు చొప్పున భత్యం (స్టైఫండ్), స్టడీ మెటీరియల్ కోసం మరో 1,000 రూపాయలు మొత్తం కలిపి 4,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అభ్యర్థులు 200 మందికి పైగా జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని ప్రతినిత్యం రాకపోకలు సాగించి ఇక్కడ శిక్షణ పొందారు. అయితే శిక్షణ పూర్తీ అయి దాదాపు ఏడాది కావస్తుండగా, ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేసింది. అయినా ఇప్పటివరకు ప్రభుత్వం బీసీ సంక్షేమశాఖ ద్వారా అభ్యర్థులకు ఇస్తామన్న స్టైఫండ్, స్టడీ మెటీరియల్‌కు ఇస్తామన్న డబ్బులు ఇవ్వకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఈ పరిస్థితి ఉండటం విశేషం. స్టైఫండ్, స్టడీ మెటీరియల్ డబ్బుల కోసం తాము అనేకమార్లు బీసీ స్టడీ సర్కిల్‌కు వెళితే మీకు డబ్బులు రాలేదని అక్కడి అధికారులు చెబుతున్నారని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. ఈ విషయమై మంత్రి, బీసీ సంక్షేమశాఖ అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.

# 23 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు- ఎమ్మెల్యే కాలవ



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

ధాన్యం సేకరణ 23 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గంలో బొమ్మనహాల్, కనేకల్ ప్రాంతంలో పండిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరలతో సేకరించడానికి ఏర్పాటు చేశామన్నారు. బొమ్మనహాళ్ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన రైతులతో ముచ్చటిస్తూ... జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఏ సంవత్సరము ఐదు వేల మెట్రిక్ టన్నులకు మించి ధాన్యాన్ని సేకరించిన దాఖలాలు లేవన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరమే దాదాపు 14వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని గత సంవత్సరం సేకరించి రైతులకు సకాలంలో డబ్బులు ఇచ్చామన్నారు. ఈ సంవత్సరం 25 వేల మెట్రిక్ టన్నులకు ఇప్పటికే అనుమతులు తీసుకొచ్చామన్నారు. 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిన తర్వాత అవసరం అనుకుంటే ఇంకా అదనంగా ధాన్యాన్ని సేకరించడానికి అనుమతులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, తక్కువ ధరలకు ఎవరికి ధాన్యాన్ని అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వమే ధాన్యాన్ని సేకరించి సకాలంలో డబ్బులు రైతుకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అవకాశాన్ని రాయదుర్గం నియోజకవర్గ రైతు సోదరులందరూ ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న కేజీబీవీ ప్రిన్సిపాల్

**డి.హిరెహాళ్ డిసెంబరు 5 ప్రభాతవార్త**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సమన్వయంతో విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని కేజీబీవీ ప్రిన్సిపాల్ శిల్ప పిలుపునిచ్చారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ చైర్మన్ మమత, వైస్ చైర్మన్ రుక్మిణి ల ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించి విద్యార్థులు నాణ్యమైన విద్యను సాధించేందుకు కృషి చేద్దామని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ చైర్మన్ సూరి అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మునాఫ్ నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎంఈఓ లు వేణుగోపాల్, సనోవర్ బాషా, తెదేపా సీనియర్ నాయకుడు శ్రీరాములు పాల్గొని విద్యా ప్రమాణాలకు సంబంధించి న ప్రతిజ్ఞ చేయించారు. మండల కేంద్రంలోని ఎంజేపి పాఠశాల లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఎంపీడీవో దాస్ నాయక్, తెదేపా రాష్ట్ర ఆర్యవైశ్యులు నాగల్లి రాజు, జూనియర్ కళాశాల ఆవరణలో ప్రధానాచార్యులు రాజగోపాల్ కమిటీ చైర్మన్ శశికళ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో మాజీ ఎంపీపీ నాగళ్ళి పుష్పావతి పాల్గొని బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, విద్యతో కలిగే లాభాలు తదితర అంశాలను వివరించారు. మురడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త నాదల్ అలీ పాఠశాలలో డ్రామా వేదిక నిర్మిస్తానని హామీ ఇవ్వగా ఎంపీటీసీ గంగాధర ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న విద్యా కమిటీ చైర్మెన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ, సాంప్రదాయం, సంస్కృతి లాంటి పద్ధతులు అలవర్చుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

## కోలాహలంగా మెగా పీటీఎం

**కంబదూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి ఉమాపతి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సంబంధాలను బలపరిచి విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మెగా పేరెంట్స్, టీచర్ సమావేశం కంబదూరు మండలం వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాల్లో శుక్రవారం కోలాహలంగా జరిగింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ , ఎంపీపీ పాఠశాలలు, తిమ్మాపురం లోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు తహశీల్దార్ బాలకిషన్, ఎస్సై లోకేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలియజేశారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదువుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్కిల్ కమ్యూనికేషన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్ మోహన్, ఎంపీపీ లక్ష్మీదేవి,నాయకులు తలారి ఎర్రి స్వామి , భీమేష్ , సురేంద్ర ,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ రూప, చైర్మన్ రాము, వైస్ చైర్మన్లు సింధు, సాకమ్మ, ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ , సిద్దేశ్వర స్వామి, భారతి, ఉపాధ్యాయులు నీలి హనుమంత రాయుడు, ఆనంద్ రాజు , జోనథాన్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ దేశ అభివృద్ధికి ఎంతో కీలకం

**కనేకల్లు డిసెంబర్ 05 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు

విద్యార్థి దశ దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని ఈ దశలోనే క్రమశిక్షణతో ఇష్టంగా చదివినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద రాజులు అన్నారు. కనేకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా క్లస్టర్ ఇన్చార్జి ఆనందరాజులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రభుత్వము ఎన్నో పథకాలను ఇచ్చి ఆదుకుంది అన్నారు. ప్రైవేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నడుపుతూ ఫలితాలలో కూడా ప్రైవేట్ కాలేజీలకు దీటుగా వస్తున్నాయని కొనియాడారు. విద్యార్థులు మంచి అలవాట్లు దేశం పెద్దల మీద భక్తి మంచితనం విద్యార్థి దశలోనే నేర్చుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు చాలా ప్రధానమైందని తమ భవిష్యత్తును నిర్ణయించేందుకు ఇది ఒక మంచి అవకాశం అన్నారు ఈ దశలో కష్టపడి చదివితే ప్రయోజకులవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘం తాసిల్దార్ బ్రహ్మయ్య అధ్యక్షులు బిటి రమేష్ బాబు ఏఎస్ఐ శంకర్ రెడ్డి ఎంపీడీవో జయసింహారెడ్డి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేజిబీవీ పాఠశాలలో ఎస్ఎంసి ఆత్మీయ సమావేశం

**బ్రహ్మ సముద్రం డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కే జి బీవీ పాఠశాల యందు విద్యార్థులు తల్లిదండ్రులతో ఎస్ఎంసి ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు.ట్రైనీ యస్ ఐ చైతన్య స్వరూపిణి మండల విద్యాధికారి ఓబుల పతి. డిస్ట్రిక్ట్ కెర్ మెంటల్ హెల్త్ కాన్సిలర్ లక్ష్మీపతి. ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ఖాసింబి తదితరులు హాజరయ్యారు . ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తు విద్యార్థులు సక్రమంగా విద్య నభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించాలని ప్రభుత్వం విద్యార్థుల కు అనేకవిదా లుగా సౌకర్యాలు కల్పించి మీకు తోడ్పడుతుందని బాగుగ చదువుకొని మీయొక్క తల్లి తండ్రుల కు ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలియచేయడం జరిగింది .ముఖ్యంగా బాల్య వివాహాలు నిషిద్ధమని ఫోక్స్ చట్టం ద్వారా మైనర్ బాలి కలకు వివాహాలు చేసిన యడల ఇరుకుటుంబాల పై కేసులు నమోదు చేయడం జరు తుందని ముఖ్యంగా పేటెంట్స్ మీయొక్క పిల్లలకు బాల్య వివాహాలు చేయకుండా ముందు పిల్లల చదువు భవిష్యత్తుపై శ్రద్ధవహించాలని తెలియ చేశారు. ఆనంతరం కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాని సూచించారు ఈ కార్య క్రమంలో ఎ యస్ ఐ వెంకటేశులు ఇంచార్జ్ ఎస్ ఓ ఖురేషి బేగం సి ఆర్ పి గోపాల్ పేరెంట్స్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 2.25 కోట్లతో అగ్నిమాపక కేంద్ర నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

### అగ్నిమాపక భవనం నిర్మాణం 40 ఏళ్ల కల ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



అగ్నిమాపక కేంద్ర నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం పట్టణంలో 40 ఏళ్లుగా స్వంత భవనానికి నోచుకోని అగ్నిమాపక కేంద్రానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రూ. 2.25 కోట్లతో నూతన అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి శుక్రవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు భూమి పూజ చేశారు. శుక్రవారం కంబదూరు రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో 60 సెంట్ల స్థలంలో 2.25 కోట్ల రూపాయలతో అగ్నిమాపక భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, అగ్నిమాపక శాఖ అధికారులు, టీడీపీ సీనియర్ నాయకులతో కలసి భూమిపూజ చేసిన అనంతరం మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బందికి స్వంత భవనం లేకపోవడంతో సిబ్బంది కూర్చోవడానికి కూడా ఇబ్బందిగా ఉండేదని, ఈ విషయాన్ని రాష్ట్ర హోమ్ మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అనుమతులు మంజూరు చేశారని అన్నారు. నూతన అగ్నిమాపక కేంద్ర భవనాన్ని 18 నెలల్లో పూర్తి చేసి వారికి అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు ఎమ్మార్వో భాస్కర్ అగ్నిమాపక కేంద్ర అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహం చేయి విరగొట్టిన దుండగులు

### దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని వైసీపీ డిమాండ్

**కనేకల్లు డిసెంబర్ 05 ప్రభాతవార్త**



చెయ్యి విరిగిన వైఎస్ఆర్ విగ్రహం

కనేకల్ మండల కేంద్రంలోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని చెయ్యి విరిగి కొట్టిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కనేకల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.కనేకల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల వైఎస్ఆర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు శుక్రవారం చెయ్యి విరగగొట్టడంతో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి వెంటనే దుండగులను పట్టుకుని నిజా నిజాలను తెలిసి కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులను డిమాండ్ చేశారు.

## విద్యార్థుల్లో మరింత నైపుణ్యతను అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

### మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్ కేజీబీవీ పాఠశాలలో పండుగ వాతావరణంలా మారిన ఆత్మీయ సమ్మేళనం - ప్రిన్సిపాల్ లలిత

**శెట్టూరు, డిసెంబర్ 05 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విలువలతో కూడిన విద్యను అందించటానికిఅహర్నిశలు కృషిచేస్తోందని మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలలోప్రిన్సిపాల్ లలిత ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ వాణిదేవి కూటమి నాయకులు మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్ బీజేపీ మండల కన్వీనర్ నాగరాజు యాదవ్, నంజుడప్ప, నాగేష్,లు హాజరయ్యారు.ఈసందర్భంగా రాజేంద్రనాథ్ మాజీ జడ్పీటీసీ గురుప్రసాద్ మాట్లాడుతూ... పాఠశాల వాతావరణం చాలా బాగుందని పిల్లలు తనను స్వాగతించడం చాలా ఆనందాన్ని కలిగించిందని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలతో దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు.పిల్లల సాంస్కృతి కార్యక్రమాలు చాలా అద్భుతంగా చేశారని ఇంకా ఏమైన పాఠశాలలో కొరత ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.అదేవిధంగా కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ పిల్లలు గతంలో కంటే ప్రస్తుతం ఉన్నటువంటి ప్రిన్సిపాల్ కానీ ఉపాధ్యాయులు గాని వారు తీసుకునే చర్యల వలన తమ పిల్లలు అద్భుతంగా చదువుతున్నారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ లలిత చేస్తున్నటువంటి పాఠశాల అభివృద్ధి గురించి ఎన్నడూ లేని విధంగా పాఠశాలను అభివృద్ధి పరచాలని ఉపాధ్యాయుడు ఈ పాఠశాలలో ఉన్నంతకాలం పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో దీటుగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఆఫీసర్ గా టి. రంగమన్నార్ పదవి బాధ్యతలు

**కనగానపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి టి. రంగమన్నార్

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం గ్రామ సచివాలయ, వార్డు సచివాలయ (జిఎస్ డబ్ల్యూఎస్)మండల అధికారిగా టి.రంగమన్నార్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదోన్నతి పొందాడు. నూతన మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి టి రంగమన్నార్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ఉన్న ప్రజలకు మరింత చేరువుగా సచివాలయ సేవలు ఉండే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయనకు ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఎంపిపి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**రామగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రామగిరి ఎంపిపి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైనట్టు ఎన్నికల అధికారి సంజీవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేది ఉదయం 11 గంటలకు ఎంపిటిసితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి ఎన్నికల కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి ఎ ంపిటిసి సభ్యులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన ప్రకటనలో తెలిపారు. కాగా ఇప్పటికే నాలుగు సార్లు నోటిఫికేషన్ వెలువడగా నాలుగు సార్లు కూడా ఎంపిపి ఎన్నిక వాయిదాపడుతూనే వస్తోంది. ఇప్పుడు 5వసారి నోటిఫికేషన్ విడుదల లకాగా సభ్యులకు ఎంపిపి ఎన్నికకు హాజరు కావాలని నోటిసులు అందజేయడానికి వెళ్లగా కొందరు అందుబాటులోలేదని తెలిపారు. గడిచిన నాలుగు సార్లు కూడా సభ్యులు ఎన్నికకు రాకుండా క్యాంపు రాజకీయాలకే పరిమితమయ్యారు. 10 మంది ఎంపిటిసి ఉండగా అందులోఎంపిపిగా ఉన్న నాగమ్మ గత ఏడాది డిసెంబర్ 30న మరణించడంతో ఎన్నిక అనివార్యమైంది. అయితే ఈ సారి కూడా ఎన్నిక జరిగే అనుమానంగా ఉంది, అయితే ఈ ఎన్నిక అధికారులు, పోలీసులకు తలనొప్పిగా తయారైంది.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం

### 30 గ్రా. బంగారం చోరి

**హిందూపురం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



బీరువా లో చోరీ దృశ్యం

హిందూపురం మండలంలోని కిరికేర సెరికల్చర్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగింది. స్థానిక ఎల్ ఆర్ జి కళాశాలలో లెక్చరర్ గా పనిచేసే మంజునాథ్ రెండు రోజుల క్రితం పట్టణంలోని మోడల్ కాలనీలో బంధువుల ఇంటికి కుటుంబ సమేతంగా వెళ్లారు. శుక్రవారం ఉదయం తమ ఇంటికి వచ్చి చూడగా ఇనప కడ్డీల వాకిలి, మెయిన్ డోర్ ను దొంగలు విరగొట్టి దృశ్యం కనిపించింది. ఇంట్లోకి వెళ్లి త్వరగా బీరువా పగలగొట్టి అందులోని బంగారు గొలుసు, 4 ఉంగరాలను మొత్తం 30 గ్రాముల బంగారం ఆభరణాలు చోరీ అయినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్లూస్ టీం రంగంలో దిగి ఫింగర్ ప్రింట్స్ ను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్.ఐ.ఆర్. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

### బిఎల్ఓ లకు కమిషనర్ వార్నింగ్

**హిందూపురం టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న స్పెషల్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) హిందూపురం పట్టణంలో కూడా జరుగుతుండగా దీనిపై ప్రత్యేక సమీక్షను ఎన్నికల సహాయ అధికారి హోదాలో కోటిలింగాలు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున శుక్రవారం ఏర్పాటు చేశారు. నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ కార్యదర్శులు ను ప్రత్యేకంగా కమిషనర్ పిలిపించి రివ్యూ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 35 ఎస్ఐఆర్ ఆన్లైన్ రివ్యూ ప్రక్రియ పూర్తికాగా హిందూపురంలో 28 మాత్రమే జరగడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మకరంగా ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే ఈసీ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మీరు తీసుకుంటున్న జీతాలకు న్యాయం చేయాలని లేదా అంటూ ప్రశ్నించారు. పనిచేయడం చేతకాకుంటే ఉద్యోగం నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని స్పష్టం చేశారు.

## పేరెంట్స్ డేలో పార్టీ జెండాలతో పాల్గొనడం సరికాదు

### - 10న జరిగే ఆత్మీయ సన్మాన సభను జయప్రదం చేయండి - సిపిఐ రాష్ట్ర నాయకులు దేవరగుడి జగదీష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు జగదీష్

**గుంతకల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుతున్న మెగా పేరెంట్స్ డే సమావేశాలకు టిడిపి నాయకులు పార్టీ జెండాలతో పాల్గొనడం సరికాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ అన్నారు. అధికారిక కార్యక్రమాలకు పార్టీ కార్యకర్తలను పాల్గొనమనడం ఏంటని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా కమిటీలు, తల్లిదండ్రులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే పేరెంట్స్ డేకు అనుమతించాలన్నారు. పట్టణంలో పలుచోట్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. భూములను కాపాడడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సీపీఐ 100 ఏళ్ల వేడుకల సందర్భంగా ఈ నెల 10న ఉదయం 10 గంటలకు అనంతపురం లలిత కళాపరిషత్లో యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో పనిచేస్తూ అమరులైన వారి కుటుంబసభ్యులకు నిర్వహించే సన్మాన సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, రాష్ట్ర సమితి సభ్యులు జాన్సన్‌బాబు, జిల్లా సమితి సభ్యులు వీరభద్రస్వామి, నాయకులు మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాముదాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, దాసరి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్ పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు

**చిలమత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మీట్ 3.0ను టేకులోడులోని ఎంజెపిఏపి బిసి రెసిడెన్సిల్ పాఠశాల, కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతి గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి చిలమత్తూరు మండల విద్యాశాఖ అధికారి-1 హనుమంతరెడ్డి, ఎస్ఎంసి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వనరులు, అభివృద్ధి గురించి తెలియచేశారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే గురువులు వారి భవిష్యత్తుకు బాటలు వేస్తారని గురువు గొప్పతనం గురించి వివరించారు. పాఠశాల అభివృద్ధి సాధించాలంటే తల్లిదండ్రుల సహకారం అవసరని ఆమె పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి వచ్చే ఏడాది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**బెలుగుప్ప, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ఉచిత కంటి వైద్య శిబిరం దృశ్యం

బెలుగుప్ప మండల పరిధిలో ఎరగుడి గ్రామంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామ సచివాలయంలో ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఎర్రగుడి లక్ష్మినారాయణ, ఎరిస్వామి, ప్రభాకర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎల్వి ప్రసాద్ కంటి వైద్య అధికారులు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా నలుగురికి సర్జరీ చేయాలని, 58 మంది సభ్యులకు పరీక్షలు నిర్వహించి వారిలో 22 మందిని సొంత ఖర్చులతో సర్జరీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచితంగా కంటి అద్దాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వాసు, మారెన్న, వైద్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించిన జిల్లా కలెక్టర్

### -స్కూల్లో టీచర్లు సెల్ ఫోన్ల వాడకం వద్దు

**లేపాక్షి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

లేపాక్షి ఓరియంటల్ పాఠశాలలో శుక్రవారం పిటిఎం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ నమూనాల ను పరిశీలించి వాటి వల్ల ఉపయోగం ఏంటని ప్రశ్నించి వారి నుండి సమాధానాలు తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. పలు విషయాలను విద్యార్థులతో చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బేసిక్స్ నేర్పాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పిటిఎం తరువాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. మధ్యాహ్న భోజన ఏర్పాట్లకు సెల్ ఫోన్లను చేత పట్టుకుని వెళుతున్న ఉపాధ్యాయులను మందలించారు. సెల్‌ఫోన్లను మీరు పాఠశాలల్లో వాడితే ఏమైనా బాగుంటుందా అని ప్రశ్నించారు. దీంతో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్లను విద్యార్థులకు అప్పగించి ముందుకు వెళ్లారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర పై వైసీపీ సస్పెన్షన్ ఎత్తివేత

### వైసీపీలో కీలక పరిణామం

### ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో రసకందాయంలో పడిన "దుర్గం" మునిసిపల్ రాజకీయం.

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. జయం ఫణీంద్రను ఇటీవల క్రమశిక్షణ చర్యలలో భాగంగా పార్టీ నుండి సస్పెండ్ చేశారు. అయితే ఇటీవల కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎంపికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఈ కీలక పరిణామం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కళ్యాణదుర్గం మునిసిపాలిటీలో మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉండగా టిడిపికి ఐదు మంది తోపాటు వైసీపీ నుండి ఎన్నికల సమయంలో టిడిపిలో చేరిన ఆరు మందితో కలిపి 11 మంది టిడిపి వైపు ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ 13 మంది కౌన్సిలర్లు ఉండటంతో చైర్మన్ ఎన్నిక ఆసక్తిగా మారే అవకాశం ఉంది. టిడిపికి ఎమ్మెల్యే ఎంపీల మద్దతు ఓట్లు కలుపుకుంటే 13 అయితే రెండు వైపులా సరి సమానంగా ఓట్లు ఉండే అవకాశం ఉంది. అయితే చైర్మన్ పదవికి ఎంపిక కావాలంటే పార్టీ ఫిరాయింపులు తప్పనిసరి అవుతోందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలలోనూ కౌన్సిలర్లకు డిమాండ్ పెరిగింది. టిడిపి వైసిపిలో సమాన ఓట్లు పడే అవకాశం ఉండటంతో మెజార్టీ కోసం ఒకరిద్దరు కౌన్సిలర్లను తమ పార్టీ వైపు ఆకర్షించాల్సిన అవసరం ఏర్పడినట్లు భావిస్తున్నారు. ఇప్పటికే రెండు పార్టీలలోనూ సమీకరణాలపై చర్చలు సాగుతున్నాయి. ఇటీవల వైసిపి మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్ ను విధినిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం తొలగించిన అంశం పాఠకులకు విధితమే. ఎస్సీ వర్గానికి చెందిన పూజారి తిమ్మప్పను ఇన్చార్జి చైర్మన్గా ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. తాజాగా ఎన్నికల కమిషన్ కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంతో కళ్యాణదుర్గం రాజకీయం కాస్త రసకందాయంలో పడినట్లు అయింది. మున్సిపల్ చైర్మన్ పదవి బిసి వర్గాలకు కేటాయించి ఉండడంతో మరి ఈ పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ రేపుతోంది. ఈనెల 11వ తేదీన మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మారుతున్న రాజకీయ పరిణామాలు ఏ మలుపు తిరుగుతాయో ఎవరిని చైర్మన్ పదవి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

## కాలువపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**బెలుగుప్ప, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఎకాలజీ కోఆర్డినేటర్ రుద్రయ్య, ఇన్‌చార్జ్ బాబు, ఎంపిఎల్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. పెన్నోబిళేసు పొలంలోకి వెళ్లి ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ సలహాలు, సూచనలు అందజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే భూమి సారవంతంగా ఉంటుందని, ఈ ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక దిగుబడులు వస్తాయని, పండించిన పంటలు కూడా మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకోవచ్చని తెలిపారు. రసాయణాల వల్ల భూసారం తగ్గి పండించిన పంటలు రుచిగా ఉండవని తెలిపారు. రసాయన మందులు వాడటం వల్ల అధిక మంది జబ్బులకు గురవుతున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం, సేంద్రీయ ఎరువులు, ద్రవ జీవామృతాన్ని పాటిస్తే మనుషులకు కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఓలు హరీష్, సురేష్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎపిఎన్‌జిజిఓస్ సత్యసాయి తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



ఎంపికైన నూతన కార్యవర్గ సభ్యులు

**పుట్టపర్తి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

ఎపిఎన్‌జిజిఓస్ అసోసియేషన్ సత్యసాయి తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్ తెలియజేశారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తిలోని సాయి ఆరామం ప్రాంగణం ఇందుకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారిగా బి. ఈశ్వరయ్య, సత్యసాయి జిల్లా అడహక్ కమిటీ మెంబెర్, సహాయ ఎన్నికల అధికారి టి. శంకర్, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా శంకరనారాయణలు వ్యవహరించారు. ఈ ఎన్నికలలో సత్యసాయి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సత్యసాయి తాలూక అధ్యక్షులుగా డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఎంపిహెచ్ఎగా పని చేసే బి.దేవేంద్ర, అసోషియేటెడ్ అధ్యక్షులుగా వెంగళమ్మచెరువు పిహెచ్‌సి ఎంపిహెచ్ఎ మురళీ కృష్ణ, ఉపాధ్యక్షులుగా డి.శంకర్‌రావు, ఎం.ప్రభాకర్, వై.సురేష్‌బాబు, ఎం.ఆనంద్‌నాయక్, కె.కవితమ్మ, కార్యదర్శిగా ఎల్.సూర్యనారాయణ, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా ఎ.విజయ్‌కుమార్, సహ కార్యదర్శులుగా జి.శివయ్య, పి.సురేష్, పి.ఎం.జ్ఞానేంద్ర, కె.అరుణ, ఆర్.అన్నపూర్ణమ్మ, ట్రెజరర్‌గా పి.మల్లికార్జున రెడ్డిలు ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన సత్యసాయి తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు లకు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ, జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్‌లు ఎన్నికైన కార్య వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

04ATP05_04ATP05.qxd 05-12-2025 PM 11:39 Page 1



# విద్యాలయాలను సమాజ దేవాలయాలుగా తీర్చేదిదేందుకు కృషిచేయాలి

## ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఆడిటోరియంను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



విద్యార్థులతో కలసి భోజనంచేస్తున్న ఎమ్మెల్యే శావణిశ్రీ

బుక్కరాయసముద్రం డిశంబర్ 5 ప్రభాతవార్త

విద్యాలయాలను సమాజ దేవాలయాలుగా తీర్చే దిద్దేందుకు ప్రభుత్వంతో పాటు తల్లిదండ్రులు కలిసి కృషిచేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కి ముఖ్యఅథితు లుగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. కార్యక్ర మంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళలర్పించారు. సిఎస్ఆర్ సేవ్ ఇండియా లీవ్ హ్యూమన్ ఫౌండేషన్ ట్రస్ట్ సహకారంతో నిర్మించిన ఓపెన్ ఆడిటోరియంను ప్రారంబించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ పాఠశాలలో ప్రతినెల జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో తల్లిదండ్రులు హాజరుకావాలన్నారు.ఈ సమావేశంలో విద్యార్థులు విద్యాభ్యా సం గురించి నేరుగా ఉపాధ్యాయులతో చర్చించే అవకాశం ఉంటుంది, పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు కూడ తల్లిదండ్రు తెలియజేయవ చ్చును.అనంతరం గత నెలలో జరిగిన మాక్ అసెంబ్లీలో నియోజకవర్గం ఎమ్మెల్యేగా పాల్గొన్న శిరీష ను అభినందించారు.శిరాష ను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో జరిగే మాక్ అసెంబ్లీలో నియోజకవర్గం తరుపున పెద్దసంఖ్యలో ఎంపిక అయ్యేందుకు కృషిచేయాలని సూసించారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు మెచ్చిన ఇది మంచి ప్రభుత్వం పాలన అందిస్తూ విద్యార్థులకు కూడ డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వత నేని శ్రీధర్‌బాబు, ఎంపీపీ సునీత, నాయకులు పొడరాళ్ళ రవీంద్ర, ఓబులపతి,రమేష్, నరేంద్రయాదవ్, తహాశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపిడిఓ సల్మాన్, విద్యాశాఖ అధికారులు తదితిరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఎదుగుదలకు తల్లిదండ్రులే తొలి గురువులు

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 05, ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజవర్గం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహి ంచిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశానికి పుట్టపర్తి నియోజ కవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా 87 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లి దండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు.

విద్యార్థులు మంచి మార్గంలో నడవ డానికి చదువు ఒక్కటే మార్గం అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ వాడ కం వల్ల వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్ఫలితాలు ఎదురవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొనే సమయంలో సెల్ ఫోన్లను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొంది ంచేలా ఉపాధ్యా యులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యాభివృద్ధికి ,విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు ను జీవితాంతం గుర్తు పెట్టుకో వాలని కోరారు. చదువే భవిష్యత్ లో పిల్లలకు మంచి ఆస్తి అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాల ని కోరారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజా భివృ ద్ధికి పాటుప డాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే,మాజీ మంత్రి చేతుల మీదుగా అందజే శారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నారాయ ణ, వైస్ ఛైర్మన్ రాధ ,ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ ,ఉపాధ్యా యులు,తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

## ర్రాష ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసింది - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ.ఆనంద్



విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్



ర్రాష స్థాయి క్రికెట్‌కు ఎంపికైనా అక్షరను అభినందిస్తున్న కలెక్టర్



హైస్కూల్ లో మొక్కను నాటు తున్న కలెక్టర్

ఆత్మకూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త

పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు,తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని,విద్యపట్లప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌ల్లో ఏర్పాటు చేసిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ హాజరైన్నారు. తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన కలెక్టర్‌కు విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. స్కూల్ కమిటీ చైర్మెన్ మందల బొమ్మయ్య,అక్కులప్ప ,కందుల ఓబుళపతి కలెక్టర్‌ను శాలువాలు,పూలగుచ్చాలతో సత్కరిం చారు.మెదటగా కలెక్టర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్,ఆర్.ఓ ప్లాంట్‌ను,స్కౌట్స్ అండ్ గైడ్స్ వారు తయారు చేసిన గుడారం,షూ రాక్ తాళ్లుతో వేసే వివిధ ముడులను,విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్,సైన్స్,ఆర్ట్ క్రాఫ్ట్ నమూలను లైబ్రరీలను పరిశీలించారు.

హైస్కూల్ ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్ మొక్కను నాటి నీరు పోశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమా వేశం ముఖ్య ఉద్దేశ్యం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మధ్య సహృ ద్భా వం,స్నేహ పూర్వక వాతావరణం ఏర్పాటుతో పాటు విద్యార్దుల విద్యా స్థాయితో పాటు తదితర అంశాలుపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వారు హోమ్ వర్క్, ఇంటి వద్ద చదువు కొనేలా చూడాల న్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన వసతులు కలి ్పంచడం జరిగిందని, పుస్తకాలు,సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్,షూ, యూనిఫాం, పుస్తకాలు,బ్యాగ్‌లను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు .ప్రభుత్వం విద్యా ర్థులకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమల్లో సన్న బియ్యంతో నాణ్యతమైన, రుచికరమైన భోజనంను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాకు పెద్దపీట వేసి పాఠశా లలో, జూనియర్ కళాశాలలో అనేక సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి వృద్ధిలోకి రావా లని,మీరు ఏ రంగంలో రాణించాలని ఉంటే దానిని సాకారం కోసం కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మా అమ్మ ప్రతిరోజు ఒక గంట నేను ఎం చదువుతున్నానో చూసుకునేదని,మా అమ్మ చూపించిన శ్రద్ధ వల్ల నేను ఈ స్థాయిలో ఉన్నానని,మీరు కూడా శ్రద్దగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధిం చాలని సూచించారు.ఈ పాఠశాల్లో పలు అభివృద్ధి,పల్లలకు అవస రమైన పనులకు పూర్వ విద్యార్థులు,దాతలు ముందుకు వచ్చి సహకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థుల అభివృద్దిలో భాగస్వామ్యం కావాలని,ప్రతిరోజు కొంత సమయం పిల్లలతో తల్లిదండ్రులు కేటాయించాలన్నారు.ఈ సందర్భ ంగా పలువురు విద్యార్థులు పలు ప్రశ్నలకు సందేహాలను అడగగా జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చా రు.హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా భివృద్ధి కోసం ఏర్పాటు చేసుక్ను యాక్షన్ ప్లాన్‌ను వివరించారు. రాష్ట్ర స్థాయి క్రికెట్‌కు టీంకు ఎన్ని కైన విద్యార్థిని అక్షరను కలెక్టర్ ఆనంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమలత,హైస్కూల్ విద్యా కమిటీ చైర్మెన్ మందల బొమ్మయ్య ,సర్పంచ్ వరలక్ష్మి,ఎంపిడిఓ లక్ష్మినరసి ంహ,యం ఈఓలు నరసిం హరెడ్డి, రామాంజినేయులు,హైస్కూల్ హెడ్‌మా స్టర్ లక్ష్మిదేవి,నియోజకవర్గ వాల్మీకి సాధికారత కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి, అక్కులప్ప, అద్దెప్ప,వెంకట నారాయణ, శశాంక్‌చౌదరి, రాందాసు, రవీంద్రరెడ్డి,మజ్జిగ ఆశోక్,విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## కుందుర్పిలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

## పాఠశాలలో ఎస్ ఆర్ సి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కుందుర్పి, డిసెంబర్ 5, ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. అంతక మునుపు టిడిపీ నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు, టీచర్లు , తల్లిదండ్రులను ఒక దగ్గర కలిపిన మంత్రి లోకేష్ నిర్ణయం అద్భుతమన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు హర్షం చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకోడానికి ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో ఎస్ఆర్ సి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే సురేంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. గతంలో కుందుర్పి గ్రామస్తులు డ్రైనేజీ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుంచుకొని కుందుర్పి ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీని ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే డ్రైనేజీ కాలువ పనులు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబును కళాశాల , పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కారమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టిడిపీ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

## - మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేయండి - ప్రమాన స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట



కదిరి మార్కెట్‌యార్డు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గం సభ్యులు

కదిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

నూతనంగా ఎంపికైన కదిరి మార్కెట్‌యార్డు చైర్మన్ అనసూయమ్మ, వైస్ చైర్మన్ కొమ్మినేని గంగయ్యనాయుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్స వం స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జనసేన నాయకులు అహుడా చైర్మన్ వరుణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు ప్రమాణ స్వీకారోత్స వం ముందుగా స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహం నుంచి మార్కెట్‌యార్డు వరకు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టిసి వరుణ్‌లకు నూతనంగా ఎంపికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు క్రేన్‌తో గజమాలను వేసి సత్కరించారు. అనంతరం పాలక వర్గానికి మార్కెట్‌యార్డు కార్యదర్శి ప్రమాణ స్వీకారోత్స వం చేయించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నూతననంగా ఎంపికైన పాలక వర్గం బాధ్యతగా పని చేసి రైతుల సంక్షేమానికి మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్త, నాయకుడికి తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్, మాజీ శాసన సభ్యులు ఎంఎస్.పార్థసారథి, కడప జిల్లా జనసేన నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అట్టహాసంగా మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

## - మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేయండి - ప్రమాన స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి మార్కెట్‌యార్డు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గం సభ్యులు

కదిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

నూతనంగా ఎంపికైన కదిరి మార్కెట్‌యార్డు చైర్మన్ అనసూయమ్మ, వైస్ చైర్మన్ కొమ్మినేని గంగయ్యనాయుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్స వం స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జనసేన నాయకులు అహుడా చైర్మన్ వరుణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు ప్రమాణ స్వీకారోత్స వం ముందుగా స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహం నుంచి మార్కెట్‌యార్డు వరకు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టిసి వరుణ్‌లకు నూతనంగా ఎంపికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు క్రేన్‌తో గజమాలను వేసి సత్కరించారు. అనంతరం పాలక వర్గానికి మార్కెట్‌యార్డు కార్యదర్శి ప్రమాణ స్వీకారోత్స వం చేయించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నూతననంగా ఎంపికైన పాలక వర్గం బాధ్యతగా పని చేసి రైతుల సంక్షేమానికి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్త, నాయకుడికి తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బైరవ ప్రసాద్, మాజీ శాసన సభ్యులు ఎంఎస్. పార్థసారధి, కడప జిల్లా జనసే న నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .


# విద్యార్థుల అభ్యున్నతే...ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం - టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్



గుమ్మనూరు జయరాం మాట్లాడుతున్న దృశ్యం



. మోడల్‌స్కూల్‌లో శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో దిగజారిపోయిన విద్యా వ్యవస్థను పటిష్టపరిచి విద్యార్థుల అభ్యున్నతే దేశ ప్రగతిగా భావించి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షుడు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తదితరులు పేర్కొన్నారు. గుత్తి పట్టణంలో శుక్రవారం మెగా పేరెం ట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం పేరిట, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తున్నా మన్నారు. విద్యార్థులకు రాజకీయ పార్టీల గుర్తింపు లేకుండా, పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు వారు వెల్లడిం చారు. వారి భవిష్యత్తు కై తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామ న్నారు. ఉన్నత విదేశీ విద్యకై పలు పథకాలను అమలు చేస్తున్నామని వారు వివరించారు.. అనంతరం ఖురాన్ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థు లకు మెమొంటోలు అందజేశారు. విద్యార్థుల విద్య పట్ల సంరక్షకులు తమ వం తు బాధ్యతగా వ్యవహరి ంచాలని సూచించారు. అనం తరం విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మోడల్ స్కూల్‌లో వివిధ అభి .వృద్ధి పనులకై ఏపీ సమగ్ర శిక్ష పథకం మేరకు, దాదాపుగా 26 లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన అభి .వృద్ధి పనులకు శంకుస్థాపన గావిం చారు. ఉల్లాసభరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం మండలంలోని ఊటకల్లు గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు ప్రశస్తకుమారి, సుంకన్న, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, ఎంఈఓ రవినాయక్, ఎంపిడిఇఒ ప్రభాకర్‌నాయక్, విద్యా కమిటీ చైర్మర్లను పవన్‌కుమార్, రాము, టిడిపి నాయకులు చికెన్ శీనా, సుధాకర్, కృష్ణయ్య, సుధాకర్‌నాయుడు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమిష్టి కృషితో గుత్తి డీజల్‌షెడ్‌కు దేశంలో అగ్రస్థానం

## - గుంతకల్లు డిఆర్‌ఎం చంద్రశేఖర్‌గుప్తా





రైల్వే డిఆర్‌ఎం మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన కార్మికులు

గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

గుత్తి డీజల్, లోకో ఎలక్ట్రికల్ షెడ్లలో కార్మికుల నైపుణ్యత, సమిష్టి కృషి కారణంగా దేశంలోనే షెడ్ అగ్రస్థానంలో నిలుస్తోందని గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్‌గుప్తా, ఏడిఆర్‌ఎం సుధాకర్‌లు కొనియాడారు. గుత్తి డీజల్‌షెడ్ 62వ వార్షికోత్స వ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో పాటుగా గుంతకల్లు ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మమతాగుప్తా, గుత్తి ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు రేవతి రమేష్‌లు జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్స వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కొంకన్ రైల్వేలో ఎయిర్ బ్రేక్ సిస్టం రూపొందించిన ఘనత స్థానిక షెడ్డు కార్మికులకే దక్కుతుందన్నారు. ఇంజన్‌కు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించే కార్మికుల నైపుణ్యతను వారు అభినందించారు. కార్మికుల కృషి అభినంది స్తూ 25 వేల రూపాయల అవార్డును ప్రకటించారు. తదుపరి 2026 నూతన సంవత్స ర క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. అనంతరం స్కూలు విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉత్స వాలను పురస్కరించుకుని రక్తదానం చేసిన కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. తదుపరి అందరి అభ్యర్థన మేరకు రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఉన్న లైబ్రరీని రైల్వే ఆసుపత్రి సమీపంలో ఉన్న జిమ్ వద్దకు మార్పు చేసి ప్రారంభించారు. తదుపరి కార్మిక సంఘాల నాయకులు నూతన రైల్వే క్వార్టర్స్ నిర్మించాలని, రైల్వే ఆసుపత్రిలో నర్సులను నియమించాలని, ఇంజన్లకు సరిపడా సిబ్బందిని నియమించాలని డిఆర్‌ఎంను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిజల్ షెడ్ సీనియర్ డిఎంఈ రమేష్, ఏడిఎం అశోక్‌గౌడ్, జాన్, ఎస్‌బిఐ అనంతపురం రీజినల్ మేనేజర్ రమేష్, ఎస్ఎస్‌సి జనరల్ మెకానికల్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ గోవిందరాజు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలు మారుతున్నాయి

## జగన్ రెడ్డి చదువుకునే పుస్తకాలపై కూడా తన ఫోటోలు వేసుకున్నారు. మెగా పీటీఎం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.సిండికేట్ నగర్ జడ్పీ స్కూల్ కు లక్షల రూపాయల విరాళం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 05 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే రీతిలో మారుతున్నాయని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల సిండికేట్ నగర్ జడ్పీ పాఠశాలలో మెగా తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశంలోఆమెపాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకువిద్యార్థులు,ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞానప్రదర్శనను తిలకించా రు.పేపరు, కార్డుబోర్డుఉపయోగించి తయారు చేసిన వివిధ వస్తువులను పరిశీలించి విద్యార్థులనుఅభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలను తిలకించారు. చాగంటి కోటేశ్వరరావు సందేశం ప్రకారం విలువలతో కూడిన విద్య అను పుస్తకాన్ని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నిన్నటి వరకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు ప్రైవేట్ పాఠశాలలోనే చూసే వారమని.. ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటివినిర్వహించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పిల్లలతల్లిదండ్రులువినియోగించుకోవాలన్నారు. ఒక్క రోజు పని పోతుందన్న ఉద్దేశ్యంతో ఇలాంటి సమావేశాలకు హాజరు కాకపోతే.. ఎంతో కోల్పోతారన్నారు. ఇక్కడికి వచ్చి ప్రతి ఒక్కరూ మీ పిల్లలు ఎలా చదువుకుంటున్నారన్నది తెలుసుకోవాలన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని ప్రతి విషయంలోనూ మంత్రి నారా లోకేష్ ఆలోచిస్తున్నా రన్నారు. పాఠశాలయూనిఫాంవిషయంలో కూడా ఎమ్మెల్యేలు, ఎంపీల అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. కుట్టు కూలీ కూడా తల్లిదండ్రులకే ఇచ్చారన్నారు. గతంలో విద్యార్థులు ఉదయం లేచి చదువుకునేందుకు పుస్త కం తెరిస్తే జగన్ రెడ్డి ఫోటో ఉండేదని.. కానీ ఇప్పుడు వాటిని తొలగించి సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోలు, ఒక చక్కని చెట్టు ఫోటో బుక్కులపై ముద్రించారన్నారు .పాఠశాలల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. పిల్లలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులకు, మీరు చదివిన పాఠశాలకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యంగా పిల్లలు చిన్న చిన్న విషయాలకు తల్లిద ండ్రులపైన మనస్తాపానికి గురైఅఘా యిత్యాలకు పాల్పడుతున్నారని అది మంచిది కాదన్నారు. ఏదైనా బాధ ఉన్నప్పుడు మీ ఉపాధ్యాయులతోనో లేదా మీ స్నేహితు లతో పంచుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీటవేస్తోందని. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని. ప్రస్తుత పథకాలన్నీ స్త్రీల పేరుతోనే ప్రభుత్వం మంజూరు చేస్తోం దని తెలిపారు. పాఠశాల చైర్మన్ కాంపౌండ్ వాల్, అదనపుగదులు, మరుగుదొడ్లు కావాలని కోరగా.ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. పాఠశాల అభివృద్ధికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. స్థానిక టీడీపీ నాయకులు కూడా 3లక్షల వరకు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు పంపిణీ చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు భోజనం ఎలా పెడుతున్నారు.. మెను అమలవుతోందా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులతో ఎమ్మె ల్యే సునీతమాట్లాడుతూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీచైర్మన్,రామాంజనేయులు, చారు ఓబులేసు,ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ దివాకర్, యంఈ ఓ వెంకట స్వామి, కన్వీనర్ సూర్యనారాయణ, రాచన పల్లి పీ ఏ సి చైర్మన్ పాములాయి రఘు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, గ్రామ అధ్యక్షులు మంజునాథ్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, స్టోర్ డీలర్లు పసల ఆదినారాయణ, కుల్లాయి బాబు,రెండు పాఠశాల లా ప్రధాన ఉపాధ్యాయులు దివాకర్ రెడ్డి,సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే.

# తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

## - ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు సహకరించాలి - పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి - మెగా పిటీఎం 3.0లో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

లేపాక్షి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విద్య పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం ఓరి యంటల్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం వివిసి గిరి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని సూచించారు. విద్యార్థులు కూడా క్రమం తప్పక పాఠశాల లకు రావాల న్నారు. ఉపాధ్యాయుడు బోధించిన విషయాలను అవగతం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. నేటి ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో అమ్మాయిలదే పైచేయిగా ఉందన్నారు. విద్యా ర్థులు ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా చక్కగా విద్యను అభ్యసిం చాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన బాల్య వివాహాలకు సంబంధించిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. అదేవిధంగా అమ్మాయిలు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం రాష్ట్రస్థాయికి క్రీడల్లో ఎంపికైన విద్యార్థులకు కలెక్టర్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, తహాశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహామూర్తి, డిప్యూటీ తహాశీల్దార్ కుమార్‌స్వామిరెడ్డి, సచివాలయాల డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీల డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు, ఎంఈఓ నాగరాజు, కుళ్లాయప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ సోమశేఖర్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్, బిజెపి మండల అధ్యక్షడు నరసింహామూర్తి, జనసేన మండల నాయకులు బాలాజీ, టిడిపి పంచాయతీ అధ్యక్షుడు గోవిందు, గనిబిపల్లి శివశంకర్, డిష్ మంజు, అంగడి అంజి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.